విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 14 సెప్టెంబర్ 2024 8 పేజీలు

'బాలినేని' దారెటు

- వైసీపీని వీడుతున్నారని జోరుగా ప్రచారం
- బుజ్జగింపు పనుల్లో మాజీ మంత్రి రజని, అధిష్టానం
- వైసీపీని వీడిన కార్పొరేటర్లు బాలినేని నివాసంలో ప్రత్యక్షం
- ఒంగోలులో మారుతున్న రాజకీయ సమీకరణలు

మూడు దశాబ్దాల పాటు ప్రకాశం జిల్లాలో రాజకీయ చక్రం తిప్పిన మాజీ మంత్రి, ఒంగోలు మాజీ శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి రాజకీయ భవిష్యత్తుపై అందరిలోను అంతర్మథనం నెలకొంది. వైసీపీ అధికారంలో ఉన్నదగ్గర నుంచి పార్టీలో కొన్ని అంశాలపై తన అసంతృప్తిని బహిరంగంగా వెల్లడిస్తూ వచ్చారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఒంగోలు నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందారు. అనంతరం బాలినేని రాజకీయ భవిష్యత్తుపై రకరకాల చర్చలు జరుగుతున్నాయి. వైసీపీ విధి విధానాలే తమ ఓటమికి బలమైన కారణంగా కూడా బాలినేని భావిస్తున్నారు. బాలినేని వ్యవహరిస్తున్న తీరు కూడా ఆ చర్చకు బలం చేకూరుస్తుంది. జిల్లా అధ్యక్ష ఎంపికపై పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడారు. అనంతరం ఒంగోలులో వైసీపీ నాయకులు, కార్పొరేటర్లు ఎక్కువశాతం టీడీపీలో చేరారు. పచ్చపార్టీలో చేరిన వారు బాలినేనితో సన్నిహితంగా ఉండటం చర్చలు దారితీస్తోంది. -విశాలాంధ్ర బ్యూరో, ఒంగోలు

2లో

ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ టీడీపీ వశం

- మేయర్‌తో కలిపి 25 మంది కార్పొరేటర్లు టీడీపీలోకి
- గైర్హాజరైన వైసీపీ కార్పొరేటర్లు
- తూతూ మంత్రంగా ఎజెండా సమీక్ష

ఒంగోలు నగర మున్సిపాలిటీని టీడీపీ కైవసం చేసుకుంది. శుక్రవారం నిర్వహించిన కౌన్సిల్‌లో పూర్తిస్థాయి మెజార్టీతో టీడీపీ తమ సత్తా చాటుకుంది. ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్.విజయ కుమార్‌లు హాజరవగా వేద పండితులు పూర్ణకుంభంతో మేయర్, కార్పొరేటర్లు గౌరవంగా తీసుకువెళ్లారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎంపీ మాగుంట మాట్లాడుతూ ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఒంగోలు నగరం వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. -విశాలాంధ్ర, ఒంగోలు :

• వరద బాధితులకు బాసటగా సీపీఐ

బాధితులు ఎక్కడివారైనా ఆదుకోవటమే మానవత్వమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. విజయవాడలో వరద బాధితులకు రూ.5లక్షల విలువైన సామాగ్రిని జిల్లానుంచి వెళ్లిన సీపీఐ నేతలు రామకృష్ణ చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ప్రకాశం జిల్లా సీపీఐ జిల్లా సమితి పిలుపు మేరకు జిల్లాలోని ప్రతి కార్యకర్త విజయవాడ వరద బాధితుల కోసం గత వారం రోజులుగా నిధి వసూలు చేశారు. వచ్చిన నిధిని ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ నేతృత్వంలో విజయవాడ తరలించి పంపిణీ చేశారు. - విశాలాంధ్ర, ఒంగోలు :

2లో

సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

- వరద విపత్తుతో దెబ్బతిన్న ప్రతి గృహాన్ని నమోదు చేయాలి
- కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల :

వరద విపత్తుతో దెబ్బతిన్న గృహాల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. లంక గ్రామాలలో ఇంటింటా సర్వేపై స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో శుక్రవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. కృష్ణా నది వరదకు బాపట్ల జిల్లాలోని లంక గ్రామాలు అధికంగా దెబ్బ తిన్నాయని కలెక్టర్ తెలిపారు.24 లంక గ్రామాలలోని నష్టాన్ని సర్వేలో క్షుణ్ణంగా నమోదు చేయాలన్నారు. నష్టం అంచనాల సర్వే కొరకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని ప్రభుత్వం సూచించిందన్నారు. ఇందుకోసం నూతన యాప్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. వరద ధాటికి దెబ్బతిన్న ప్రతి ఇంటిని సర్వే సమయంలో ఫోటో తీయాలని, యాప్ ద్వారా సదరు ఇంటి యజమాని ఫోటోను తీసుకోవాలన్నారు. దెబ్బతిన్న గృహం వివరాలు స్పష్టంగా పొందుపరచాలన్నారు. ఆ ఇంటిలో టీవీ, ఫ్రిజ్ దెబ్బ తింటే వాటి కంపెనీ పేర్లతో సహ వివరాలు నమోదు చేయాలన్నారు.ఎవరివైనా వాహనాలు దెబ్బతింటే సర్వే యాప్‌లో వాటి ఫోటోలు తీయాలని, సదరు వాహనం కంపెనీ పేరునూ నిక్షిప్తం చేయాలన్నారు. ప్రాథమికంగా 13 పక్కా గృహాలు దెబ్బతినగా, 163 కచ్చా గృహాలు,మరికొన్ని గృహాలు దెబ్బతిన్నాయన్నారు. జీవనోపాధి కోల్పోయి ఉంటే వాటి ఫోటోలను తీసి యాప్‌లో పంపాలన్నారు. పశువులకు సంబంధించిన షెడ్ల వివరాలు పొందు పర్చాలన్నారు. లంక గ్రామాలలో కొందరికి ఆధార్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు లేవని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. యుద్ధ ప్రాతిపదికన వారికి బ్యాంకు ఖాతాలు తెరిచి, ఆధార్ కార్డులు ఇప్పించాలని అధికారులను ఆదేశించారు.అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలి, బాధితులకు మేలు జరిగేలా పనిచేయాలన్నారు. ప్రతి గంటకు ఎన్ని గృహాలు సర్వే పూర్తయ్యాయో వివరాలు పంపాలని ఆదేశించారు. సచివాలయాలలోని 11 మంది సిబ్బంది మొత్తం సర్వే పనుల్లో ఉండాలని ఆయన స్పష్టం చేశారు. వీక్షణ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, రేపల్లె ఆర్డిఓ హేలా షారోన్, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రవాణాపై నిఘా

విశాలాంధ్ర - చీరాల :

- అక్రమంగా తవ్వినా, రవాణా చేసినా కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ తుషార్ డూడి

ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. అడిషనల్ ఎస్పీ టిపి విఠలేశ్వర్ శుక్రవారం చీరాల మండలంలోని విజయలక్ష్మి పురం గ్రామ పరిధిలో ఇసుక అక్రమ తవ్వకాలు జరిగిన ప్రదేశాలను పరిశీలించారు. ఇసుక అక్రమ తవ్వకాలను అడ్డుకోవడానికి తీసుకోవలసిన చర్యల గురించి పోలీస్,రెవెన్యూ ఇతర శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్,చీరాల డిఎస్పి పి.జగదీష్ నాయక్, చీరాల రూరల్ సిఐ సత్యనారాయణ,చీరాల ఎమ్మార్వో గోపికృష్ణ, నీటిపారుదల శాఖ ఏఇ పురుషోత్తం, సెబ్ సిఐ కర్ణ, చీరాల రూరల్ ఎస్సై శివకుమార్ లతో చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయలక్ష్మి పురం గ్రామ పరిధిలోని స్ట్రైట్ కట్ కాలువ, మోడల్ స్కూల్ దగ్గరలో ఇటీవల అక్రమ ఇసుక తవ్వకాలు జరిగిన ప్రదేశాలను పరిశీలించారు. రెవెన్యూ, పోలీస్,నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి ఇసుక అక్రమ తవ్వకాలను పూర్తిస్థాయిలో కట్టడి చెయ్యాలని అడిషనల్ ఎస్పీ ఆదేశించారు. అక్రమ రవాణా జరగడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో పటిష్ట నిఘా ఉంచాలని, 24/7 పోలీస్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ సిబ్బంది సంయుక్తంగా గస్తీ నిర్వహించాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన స్టాక్ పాయింట్లలో నిబంధనల మేరకు ఇసుక లోడ్ చేసుకొని తగిన రసీదులతో రవాణా చేసుకోవాలన్నారు. పోలీసు అధికారులు ఇసుక అక్రమ రవాణా తవ్వకాలను కట్టడి చేసేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా ఎవరైనా ఇసుక అక్రమ తవ్వకాలు జరుపుతున్నారని సమాచారం తెలిసిన వెంటనే రెవిన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని ఆ ప్రదేశానికి తక్షణం చేరుకోవాలన్నారు.

ఘనంగా శిద్దా లక్ష్మీ పద్మావతి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చీమకుర్తి : రాష్ట్ర మాజీమంత్రి, వైసీపీ నాయకులు శిద్దా రాఘవరావు సతీమణి శ్రీమతి శిద్దా లక్ష్మీ పద్మావతి జన్మదిన వేడుకలు చిమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా జరిగాయి. గోల్డెన్ గ్రానైట్ మేనేజర్ ఏ.గిరి బాబు ఆద్వర్యంలో శ్రీమతి లక్ష్మీ పద్మావతి జన్మదిన వేడుకలలో శిద్దా రాఘవరావు అభిమానులు, శ్రేయోభిలాషులు, జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్య మహిళా విభాగ్, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవి సేవాదళ్ నాయకులు, గ్రానైట్ పరిశ్రమకు చెందిన ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఏ గిరి బాబు ఏర్పాటు చేసిన భారీ కేకును శిద్దా రాఘవరావు దంపతులు కట్ చేశారు. అనంతరం భారీ గజ మాలతో సత్కరించారు.

సేవా కార్యక్రమాల నిర్వహించిన అభిమానులు

శిద్దా లక్ష్మీ పద్మావతి జన్మదినం సందర్భంగా శిద్దా అభిమానులు చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో భారీగా సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం నిర్వహించిన పుట్టినరోజు వేడుకలలో ప్రభుత్వ బాలికల హాస్టల్‌కు చెందిన 200 మంది విద్యార్థినులకు కాస్మోటిక్స్ కిట్స్,పాతిమీద పాలెం గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన పథకానికి వంట గ్యాస్ ఏడాదిపాటు అయ్యే వ్యయానికి సరిపడ నగదును పాఠశాల సిబ్బందికి శిద్దా రాఘవరావు దంపతులు అందచేశారు. లక్ష్మీ పద్మావతి పుట్టినరోజు సందర్భంగా అభిమానులు నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాలు పట్ల శిద్దా రాఘవరావు దంపతులు సంతోషం వ్యక్తం చేస్తూ మానవ సేవే మాధవ సేవ అని, సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం తమకు సంతృప్తి కలిగించింది అని శిద్దా రాఘవరావు, శ్రీమతి శిద్దా లక్ష్మి పద్మావతి దంపతులు తెలిపారు.

వరద బాధితులకు బాసటగా సీపీఐ

- రూ.5లక్షల సామాగ్రి విజయవాడలో పంపిణీ
- జిల్లా నేతలను అభినందించిన సీపీఐ రాష్ట్రకార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర - ఒంగోలు : బాధితులు ఎక్కడివారైనా ఆదుకోవటమే మానవత్వం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. శుక్రవారం విజయవాడలో వరద బాధితులకు రూ.5లక్షల విలువైన సామాగ్రిని జిల్లానుంచి వెళ్లిన సీపీఐ నేతలు రామకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ప్రకాశం జిల్లా సీపీఐ జిల్లా సమితి పిలుపు మేరకు జిల్లాలోని ప్రతి కార్యకర్త విజయవాడ వరద బాధితుల కోసం గత వారం రోజులుగా నిధి వసూలు చేశారు. వచ్చిన నిధిని ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ నేతృత్వంలో విజయవాడ తరలించారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణతో పాటు జిల్లా ఇన్ ఛార్జ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, అఖిల భారత కిసాన్ సభ జాతీయ కార్యదర్శి రావుల వెంకయ్య, సిపిఐ రాష్ట్ర నాయకురాలు అక్కినేని వనజ సామాగ్రిని బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ బుడమేరు వరద కారణంగా విజయవాడ నగరం అతలాకుతలమైందన్నారు. ప్రజల ఆస్తులు పూర్తిగా వరదలో కొట్టుకుపోయాయన్నారు. ప్రజలు కట్టుబట్టలతో మిగిలారన్నారు. తినటానికి తిండి లేక, తాగటానికి నీరు లేక, కట్టుకోవడానికి బట్టలు లేక, ప్రజలు బురద నీటిలో దోమలతో సహజీవనం చేయలేక అల్లాడుతున్నారన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం, దాతలు స్పందించి సాయమందించేందుకు ముందుకు వచ్చినప్పటికీ అవి పూర్తిస్థాయిలో అందలేదన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వరద సాయం తక్షణమే అందించడం మానివేసి, కేవలం లెక్కలు వేసేందుకే పరిమితమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సర్వం కోల్పోయిన వరద బాధితులకు అధిక మొత్తంలో నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వరద బాధితులకు సాయం అందించడంలో సిపిఐ ముందు వరుసలో ఉందన్నారు. ప్రకాశం జిల్లా సీపీఐ కార్యకర్తలు నిధి ఉత్సాహంగా సేకరించడమే కాకుండా, సకాలంలో ఆదుకోవడం మంచి పరిణామం అన్నారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా సిపిఐ జిల్లా సమితికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, పివిఆర్ చౌదరి, వై. రవీంద్రబాబు,కే వీరా రెడ్డి, సయ్యద్ యాసిన్,కొత్తకోట వెంకటేశ్వర్లు. ఎంఏ సాలార్. శ్రీరామ్ శ్రీనివాసరావు. ఎం. విజయ, ఆర్.లక్ష్మి . బి.రామయ్య. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్.కరుణానిధి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సయ్యద్ ఇర్ఫాన్,సురేష్, ఇస్లాం, స్టాలిన్, విజయవాడ నగర కార్యదర్శి కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, చిడితోటి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'బాలినేని' దారెటు

వైసీపీని వీడుతున్నారని జోరుగా ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : మూడు దశాబ్దాల పాటు ప్రకాశం జిల్లాలో రాజకీయ చక్రం తిప్పిన మాజీ మంత్రి, ఒంగోలు మాజీ శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి రాజకీయ భవిష్యత్తుపై అందరిలోను అంతర్మథనం నెలకొంది. వైసీపీ అధికారంలో ఉన్నదగ్గర నుంచి పార్టీలో కొన్ని అంశాలపై తన అసంతృప్తిని బహిరంగంగా వెల్లడిస్తూ వచ్చారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఒంగోలు నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందారు. అనంతరం బాలినేని రాజకీయ భవిష్యత్తుపై రకరకాల చర్చలు జరుగుతున్నాయి. వైసీపీ విధి విధానాలే తమ ఓటమికి బలమైన కారణంగా కూడా బాలినేని భావిస్తున్నారు. దీంతో బాలినేని వైసీపీని వీడి మరో రాజకీయ పార్టీలో చేరుతున్నట్లు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా చర్చ జరుగుతుంది. బాలినేని వ్యవహరిస్తున్న తీరు కూడా ఆ చర్చకు బలం చేకూరుస్తుంది. ఇప్పటికే జిల్లా అధ్యక్ష ఎంపికపై పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడారు. అనంతరం ఒంగోలులో వైసీపీ నాయకులు ముఖ్యంగా కార్పొరేటర్లు ఎక్కువశాతం తెలుగుదేశం పార్టీలో చేరారు. ప్రస్తుతం ఒంగోలు కార్పొరేషన్ వైసీపీ చేతిలో నుంచి తెలుగుదేశం పార్టీ వశం అయ్యింది. కొంతమంది శుక్రవారం హైదరాబాదులో వైసీపీ కార్పొరేటర్లు బాలినేనిని కలిశారు. బాలినేని వైసీపీని వీడుతున్నట్లు అటు సోషల్ మీడియాలోను, మీడియాలోను పలు కథనాలు వస్తున్నాయి. దీనిలో భాగంగా బాలినేనిని బుజ్జగించి వైసీపీలోనే కొనసాగించాలనే ఉద్దేశంతో పార్టీ అధిష్టానం మాజీ మంత్రి విడుదల రజనిని అదే విధంగా కడప జిల్లా పులివెందులకు చెందిన సతీష్‌రెడ్డిని రంగంలోకి దించినట్లు తెలుస్తుంది. శుక్రవారం హైదరాబాదులో విడుదల రజని బాలినేని శ్రీనివాసరెడ్డి నివాసానికి వెళ్లి కొద్దిసేపు బాలినేనితో మాట్లాడారు. అనంతరం రజని మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించి వెనుదిరిగారు. సతీష్‌రెడ్డి కూడా బాలినేనితో బేటీ అయినట్లు విశ్వసనీ వర్గాల సమాచారం. మొత్తం మీద బాలినేని కొద్ది రోజుల్లోనే వైసీపీని వీడి జనసేన పార్టీలో చేరబోతున్నట్లు చర్చ జరుగుతుంది. వైసీపీకి చెందిన జిల్లాలోని ముఖ్యనేతలు ఈ విషయాన్ని ఖండించకపోగా, పార్టీలో గౌరవం లేనప్పుడు ఏ పార్టీలో ఉంటే ఏమిలో అనే మాటలు మాట్లాడుతున్నారు. వైసీపీ నాయకులు మాట్లాడుతున్న తీరును బట్టి బాలినేనిని వైసీపీని వీడటం దాదాపు ఖాయమైనట్లు తెలుస్తుంది. ఈ నెల ఆఖరిలోపు జనసేన పార్టీలో చేరేందుకు రంగం సిద్ధమైందని, ఇప్పటికే జనసేనలో తమ సన్నిహితులతో మాట్లాడించినట్లు తెలుస్తుంది. మొత్తం మీద బాలినేని శ్రీనివాసరెడ్డి రాజకీయ భవితవ్యం చర్చనీయాంశంగా మారింది. మూడు దశాబ్దాల పాటు జిల్లాలో రాజకీయ చక్రం తిప్పారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు మంత్రిగా పనిచేశారు. అయితే గత మూడు సంవత్సరాల నుంచి బాలినేనిపై అనేక రాజకీయ ఆరోపణలు వచ్చాయి. ముఖ్యంగా తన వియ్యంకుడు భాస్కర్‌రెడ్డి తన కుమారుడు ప్రణీత్‌రెడ్డి రాజకీయ జోక్యం చేసుకోవడం ఒంగోలులో భూములు, సెటిల్మెంట్‌లు, ఆక్రమణ తదితర అంశాల్లో తన కుమారుడు ప్రణీత్‌రెడ్డి, వియ్యంకుడు భాస్కర్‌రెడ్డి ప్రమేయం ఉండటంతో బాలినేనిపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమైంది. అది నిజమే అన్నట్లు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 34 వేల ఓట్ల తేడాతో బాలినేనిని ఒంగోలు నియోజకవర్గ ప్రజలు ఓడించారు. అనంతరం ఒకటిరెండుసార్లు ఒంగోలు వచ్చి మీడియాతో మాట్లాడి హైదరాబాదుకే పరిమితం అయ్యారు. జిల్లాలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రథసారధి లేరు. ఆ పార్టీలో నిన్న మొన్నటి వరకు చక్రం తిప్పిన మంత్రులు, ఎమ్మెల్యేలు కన్పించడం లేదు. జిల్లాలో గెలిచిన ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యే యర్రగొండపాలెం తాటిపర్తి చంద్రశేఖర్ నియోజకవర్గానికే దూరమయ్యారు. కొద్దో గొప్పో దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాత్రం తన నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రోటోకాల్ కార్యక్రమాల్లో కూడా హాజరవుతూ పార్టీ ఉనికిని కాపాడుతున్నారు. బాలినేని మాత్రం పార్టీ కార్యక్రమాలను ఏ మాత్రం పట్టించుకోకుండా భవిష్యత్తు తన రాజకీయ ప్రయాణంపై దృష్టి సారించారు.

ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ టీడీపీ వశం

- మేయర్‌తో కలిపి 25 మంది కార్పొరేటర్లు టీడీపీలోకి చేరిక
- గైర్హాజరైన వైసీపీ కార్పొరేటర్లు

విశాలాంధ్ర- ఒంగోలు : ఒంగోలు నగర మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ కైవసం అయింది. శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో పూర్తిస్థాయి మెజారిటీతో టిడిపి తమ సత్తా చాటింది. 25 మంది కార్పొరేటర్లు, మేయర్‌తో కలిపి టీడీపీ బలం పుంజుకుంది. ఈ సమావేశానికి ఎక్స్ అఫీషియో సభ్యులుగా హాజరైన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎం.విజయ్ కుమార్‌లను వేద పండితుల పూర్ణకుంభంతో మేయర్ కార్పొరేటర్లు గౌరవంగా తీసుకువెళ్లారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఒంగోలు నగరం వేగంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఒంగోలు నగర అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు మాట్లాడుతూ ఒంగోలు నగర మునిసిపల్ కౌన్సిల్ సమావేశానికి తాను తొలిసారిగా హాజరవు తున్నట్లు తెలిపారు. 2014 సమయంలో ఒంగోలు నగరం కేవలం ఒంగోలు మున్సిపాలిటీగా ఉన్నారు. గత ఐదు సంవత్సరాలుగా నిలిచిపోయిన ఒంగోలు నగర అభివృద్ధి వేగవంతం చేద్దామని పిలుపునిచ్చారు. అమృత్ పథకం కింద ఒంగోలు నగర వాసులకు ప్రతిరోజు మంచినీరు ఇచ్చే పథకం కేవలం 5 కిలోమీటర్ల పరిధిలో పైపు లైన్ వేయలేక పోవడం వల్ల నిలిచిపోయిందన్నారు. దానిని పూర్తి చేయటంలో గత పాలకులు విఫలమయ్యారన్నారు. త్వరలో పైపు లైన్ పనులు పూర్తిచేసి ఒంగోలు నగరవాసులకు ప్రతిరోజు మంచి నీరు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఒంగోలులో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు అని చర్యలు తీసుకుంటామన్నారు. ఒంగోలు దగ్గర అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్ మాట్లాడుతూ ఒంగోలు నగర పరిధిలోని పేర్న మిట్ట ప్రాంతంలో అభివృద్ధి పూర్తి స్థాయిలో కుంటుపడిందని అన్నారు. ప్రజలు సమస్యలతో సతమత మవుతున్న పట్టించుకునే నాధుడు కరువయ్యారన్నారు. వెంటనే నాలుగు డివిజన్లో పరిధిలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మేయర్ మాగుంట, దామచర్ల, బి ఎన్ లను ఘనంగా సత్కరించారు.

తూతూ మంత్రంగా ఎజెండా

ఒంగోలు నగర మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ సమావేశం తూతూ మంత్రంగా సాగింది. సమస్యలపై పెద్దగా చర్చ జరగలేదు. కేవలం సభ్యులు ప్రజా ప్రతినిధులకు తమను తాము పరిచయం చేసు కోవడానికే ఎక్కువ సమయాన్ని కేటాయించారు. అయితే ఈ సందర్భంగా జనసేన పార్టీ కార్పొరేటర్ మల్లగా రమేష్ పారిశుద్ధ్య కార్మికుల పనితీరు, ఒంగోలులో తిష్ట వేసిన పారిశుధ్యం పై లేవనెత్తిన సమస్యలు హైలెట్ గా నిలిచాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలు నగరంలో ఎక్కువమంది పారిశుధ్య మేస్త్రీలు కేవలం మచ్చర వేసుకుంటూ పనిచేయకుండా జీతాలు తీసుకుంటున్నారని ధ్వజమెత్తారు. కొందరు పారిశుధ్య కార్మికులు వైసిపి నాయకుల ఇళ్లల్లో పనులు చేస్తూ మునిసిపాలిటీ నుండి జీతాలు తీసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా గతంలో రాత్రి వేళల్లో పారిశుధ్య కార్మికులుశుభ్రం చేసేవారన్నారు.కానీ నేడాపరిస్థితి లేదన్నారు. దీనికి మిగిలిన సభ్యులు కూడా నిజమని తెలిపారు. ఒంగోల్ మున్సిపాలిటీలోని పారిశుధ్య రంగంలో ప్రక్షాళన జరగాలని కోరారు. మిగిలిన ఏజెండా తూతూ మంత్రంగా సభ్యులు తమ ఆమోదాన్ని తెలిపారు. అయితే ఈ సమావేశానికి ఒక్క ఎమ్మెల్సీ కార్పొరేటర్ కూడా హాజరు కాకపోవడం విశేషం.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : వైసీపీ దివ్యాంగుల విభాగం జిల్లా సెక్రెటరీ నుసుము బాలచంద్రుడు సతీమణి జన్మదినం పురస్కరించు కొని, శుక్రవారం పొదిలి కాలేజీ రోడ్డులోని ఒక ఏరియాలో 50 మంది పేదలకు అన్నదానం చేశారు. ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. దివ్యాంగ రక్షక ఫౌండేషన్ అధ్యక్షుడు నరసింహారావు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లోని కస్తూర్బా గురుకుల పాఠశాల యందు శుక్రవారం క్యాన్సర్ గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విజయవాడ, జనక్రాంతి ట్రస్ట్ వారు సౌజన్యంతో మార్కాపురం శ్రీ లక్ష్మి చెన్నకేశవ వికాస తరంగిణి ఆధ్వర్యంలో దోర్నాల కస్తూరిభాయి స్కూల్ లో క్యాన్సర్ గురించి, అమ్మాయిలు ఎదుర్కొనే ఇబ్బందులు వివరించి శానిటరి న్యాప్కిన్స్ అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో వికాసతరంగిణి అధ్యక్షులు గోళ్ళ వర లక్ష్మి , సభ్యులు ఇందుమతి, విజయలక్ష్మి, లక్ష్మి, స్కూల్ ప్రిన్స్ పల్ అనూష, స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

అటవీ రేంజ్ కార్యాలయాన్ని ప్రారంభించిన డీఎఫ్ఓ విగ్నేష్ అప్పావ్

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లోని అటవీ శాఖ కార్యాలయ ప్రాంగణంలో కొర్రప్రోలు అటవీ శాఖ నూతన కార్యాలయాన్ని నిర్మించి శుక్రవారం ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కాపురం డీఎఫ్ఓ విగ్నేష్అప్పావ్ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కటింగ్ చేసి కొర్రప్రోలు అటవీ శాఖ కార్యాల యాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో విజ్ఞేష్ అప్పావ్ డిప్యూటీ డైరెక్టర్ టైగర్ ప్రాజెక్ట్ మార్కాపురం, సబ్, డి, ఎఫ్ ఓ,వి, వేణు, పెద్ద దోర్నాల అటవీశాఖ అధికారి విశ్వేశ్వరరావు, కొర్రప్రోలు అటవీ శాఖ అధికారిని, ఏ.ప్రసన్న జ్యోతి, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

'సీతారాం ఏచూరి'కి నివాళి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ సీపీఐ మండల నాయకులు నక్కా తిరుపతయ్య అధ్యక్షతన శుక్రవారం జరిగింది. పార్టీ నాయకులు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం సిపిఎంలో చేరిన ఏచూరి తుది శ్వాస వరకు అదే పార్టీలో కొనసాగిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనదని అన్నారు. అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం రాజీలేని పోరాటాలను చేసిన నేత అని కొనియాడారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అని అన్నారు. అంతర్జాతీయంగా మేధావిగా పేరు గాంచిన గొప్ప నేత అని కొనియాడారు. ఏచూరి ఆశయాల కోసం నిరంతరం రాజీలేని పోరాటాలను కొనసాగించాలన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, ఏఐటీయూసీ నాయకులు ఆవుల యోగయ్య, సాంబశివరావు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-సింగరాయకొండ : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ సింగరాయకొండలో ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి వి.మోజెస్ అధ్యక్షతన వహించగా పార్టీ నాయకులు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిలుగా హాజరైన ప్రముఖ వైద్యులు డాక్టర్ బి.హరిబాబు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం సిపిఎం లో చేరిన ఏచూరి తుది శ్వాస వరకు అదే పార్టీలో కొనసాగిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనదని అన్నారు. అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం రాజీలేని పోరాటాలను చేసిన నేత అని కొనియాడారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అని అన్నారు. అంతర్జాతీయంగా మేధావిగా పేరు గాంచిన గొప్ప నేత అని అన్నారు. సీపీఎం మండల కన్వీనర్ టంగుటూరి రాము మాట్లాడుతూ ఏచూరి ఆశయాల కోసం నిరంతరం రాజీలేని పోరాటాలను కొనసాగించాలని మండల కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం వార్డు సభ్యులు పడిదపు రవికుమార్,పెమ్మల బాబురావు, టీ. రామ్మూర్తి, అజమ్ సంపత్ కుమారి కోటపాటి నారాయణ, నక్క శ్రీనివాస్, సతీష్ పాల్గొన్నారు.

ముందస్తుగా 'ఓనం' ఉత్సవాలు

విశాలాంధ్ర-పామూరు : కేరళ రాష్ట్రంలో జరుపుకునే అతిపెద్ద పండుగ 'ఓనం' పండుగ అని సెయింట్ మార్ఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ ఎం.జయకుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక సెయింట్ మార్ఫ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు ఓనం పండుగను విద్యార్థులు తెలిపారు. జయకుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ జరుపుకునే సంక్రాంతి పండుగ లాంటిది. ఓనం పండుగ అన్నారు. బలి చక్రవర్తి వామ నావతారంలో విష్ణుమూర్తి మూడు అడుగుల స్థలం అడిగిన పురాణ కథను వివరించారు. మన రాష్ట్రంలో పాటు కేరళ సంస్కృతిని కూడా విద్యార్థులకు వివరించారు. ఇక్కడ ఎంతోమంది కేరళ టీచర్స్ ఉన్నారని వారందరికీ ఓనం పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు నిర్వహించిన కేరళ నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

టీడీపీ నేత శ్రీనివాసరావును పరామర్శించిన ఎమ్మెల్యే బీ.ఎన్

విశాలాంధ్ర-సంతనూతలపాడు : గుమ్మళ్ళంపాడు గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు మొలకలపల్లి శ్రీనివాసరావు ఒంగోలు అరవింద్ వైద్యశాల నందు అనారోగ్య కారణముతో వైద్య సేవలు పొందుతున్నట్లు విషయం తెలియడంతో శుక్ర వారం ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ సందర్శించి ఆరోగ్య విషయంపై అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు టిడిపి నాయకులు బొడ్డపాటి వెంకట రమణా రావు బొడ్డపాటి వెంకటరామయ్య బి.చంద్ర శేఖర్ రావు పంచాయతీ కార్యదర్శి ఎన్ ప్రతాప్ కుమార్ ఉన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఆడిటోరియం నందు యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా కోటపాటి శ్రీనివాసులు అవార్డు వచ్చిన సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారుల మీదుగా అవార్డు అందుకున్న కోటపాటి శ్రీనివాసుల దంపతులకు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక చెక్‌పోస్ట్ నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు ర్యాలీగా బయలుదేరారు. మండల విద్యాశాఖ అధికారులు మస్తాన్ నాయక్, ఎంఈఓ కొండలరావు, మార్కాపురం ఎంఈఓ రామదాసు నాయక్, త్రిపురాంతకం ఎంఈఓ కేటి మల్లికార్జున నాయక్, యుటిఎఫ్ అధ్యక్షులు మందగిరి వర్ధన్, మొద్దు నాగేశ్వరరావు, రామకృష్ణ నాయక్, మహంతి నాయక్, షరీఫ్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి విద్యారంగానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాసవీ విద్యానికేతన్ నందు హిందీ దివస్

విశాలాంధ్ర-మార్కాపురం : స్థానిక మార్కాపురంలోని వాసవి విద్యానికేతన్ నందు హింది దివస్ వేడుకలు ఉత్సాహవంతంగా జరిగాయి. ఏ.టి కె రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. హిందీ భాషలో వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. పిల్లలు హిందీ భాషలో ఉపన్యసించారు. ప్రాజెక్టు పనులు చేసి సృజనాత్మకతను వెల్లబరిచారు. హిందీ భాష మన జాతీయ భాష ప్రపంచంలో కూడా అత్యున్నత స్థానాన్ని చూరగొన్నదని, మనము హింది భాష నేర్చుకుంటే ప్రపంచంలో ఎక్కడైనా తిరిగి రావచ్చని హిందీ భాష ఉపాధ్యాయులు తెలిపారు. హిందీ భాషని గుర్తించడంలో ఎనలేని కృషి చేసిన బియోహార్ రాజేంద్రసింహ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ హింది దివస్ జరుపుకోవడం విశేషం.

గ్రామ పంచాయతీ కార్యాలయం ఎస్.ఎన్.పాడు గ్రామం

ఎస్.ఎన్.పాడు మండలం, ప్రకాశం జిల్లా

ఆర్.ఓ.సి.నెం: 08/2024 **టెండరు ప్రకటన** తేది: 12-09-2024

ప్రకాశం జిల్లా, ఎస్.ఎన్.పాడు మండలం, ఎస్.ఎన్.పాడు గ్రామ పంచాయతీ నందు 2024-2025 సంవత్సరమునకు తేది: 16-09-2024 నుండి 16-09-2025 వరకు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుటకు గాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఎస్.ఎన్.పాడు గ్రామ పంచాయతీ కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు తేది: 16-9-2024 ఉదయం 10-00 గంటల నుండి 11-30 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 12-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండరు షెడ్యూల్ వివరాలు ప్రకారం షరతులు, నిబంధనలకు లోబడి ధరావత్తు చెల్లించిన రసీదును టెండరు షెడ్యూలుకు జతపరచవలెను. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుటకు, రద్దు పరచుటకు గ్రామ పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు. మిగతా వివరములు కార్యాలయం పనిచేయు వేళలయందు అడిగి తెలుసుకోవచ్చును.

వ.నెం.	పని వివరాలు	వర్తించు కాలము	సంఖ్య	ధరావత్తు
1.	టర్న్ కాక్	16-09-2024 నుండి 16-09-2025 వరకు	1	రూ.100/-
2.	స్వీపర్లు	16-09-2024 నుండి 16-09-2025 వరకు	20	రూ.100/-
3.	ఎలక్ట్రీషియన్	16-09-2024 నుండి 16-09-2025 వరకు	2	రూ.100/-
4.	ట్రాక్టర్ డ్రైవర్లు	16-09-2024 నుండి 16-09-2025 వరకు	3	రూ.100/-
5.	శానిటేషన్ మేస్త్రి	16-09-2024 నుండి 16-09-2025 వరకు	1	రూ.100/-

షరతులు: 1. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం అనగా 16-09-2024 నుండి 16-09-2025 వరకు మాత్రమే అమలులో ఉండును.

2. గ్రామ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి మాత్రమే వేతనములు చెల్లించబడును.

3. పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్టును రద్దు చేయు అధికారము గ్రామ పంచాయతీ వారికి కలదు

ఎం. కిరణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి
ఎస్.ఎన్.పాడు గ్రామ పంచాయతీ,
ఎస్.ఎన్.పాడు మండలం, ప్రకాశం జిల్లా.

విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని విజయవాడ వరదల్లో చిక్కుకొని అల్లాడుతున్న అభాగ్యులకు మేము సైతం అంటూ కొమరోలు మండలంలోని శ్రీ మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మంచి మనసుతో గ్రామ ప్రజల విరాళాల ద్వారా సేకరించిన డబ్బు 18,120 రూపాయలతో పాటు జీతాల నుండి మినహాయించిన డబ్బు 27,048 రూపాయలు మొత్తం 45,168 రూపాయలు ప్రకాశం జిల్లా విద్యాశాఖ వారికి ఫోన్ ద్వారా అంద జేయడమైనది. ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చేసిన, కృషికి సహాయానికి అభినందిస్తూ భవిష్యత్తులో ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కొనియాడారు. ఉపాధ్యాయులు వెంకట్ నారాయణ కోటేశ్వరరావు సుజాత ప్రకాష్‌రావు శివరాం చంద్రమోహన్ గురవయ్య పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర-రాచర్ల : మండలంలో శుక్రవారం వాహన తనిఖీలో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఎస్సై. ఈ సందర్భంగా పలు వాహనాలను ఆపి వాహన పత్రాలను లైసెన్స్ పొల్యూషన్ పత్రాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అదేవిధంగా పలు వాహనాలకు జరిమానాలు విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తో పాటు స్టేషన్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

పోలీసులను అభినందించిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-పామూరు : గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా మండలంలో నిర్వహణలో పోలీసులు పాత్ర ప్రశంసనీయమని మండల టిడిపి నేతలు యారవ శ్రీనివాసులు, ఎంపీటీసీ బొల్లా నరసింహారావులు అన్నారు. శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో సీఐ ఎం భీమా నాయక్, ఎస్సై ఎం వెంకట రాజేష్‌లను టిడిపి నేతలు సత్కరించి అభినందించారు. మండలంలో ఏర్పాటు చేసిన ప్రతి వినాయక విగ్రహాల కమిటీలతో సీఐ భీమ నాయక్ ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించి యువతకు సూచనలు, జాగ్రత్తలు చేయడంతో పాటు అవాంఛనీయ సంఘటనలు జరిగితే చట్టపరమైన చర్యలు కూడా తప్పవని హెచ్చరికలు జారీ చేయడం లాంటి చర్యలతో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ముగిసిందన్నారు. కార్యక్రమంలో టిడిపి ఒంగోలు పార్లమెంటు కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, మాజీ ఎంపీటీసీ ఇరి కోటి రెడ్డి, వార్డు సభ్యులు టిడిపి శ్రీనివాసులు, గుత్తి మహేష్,గోళ్ల వీరబాబు పాల్గొన్నారు.

హిందీ దివస్ వేడుకలు

విశాలాంధ్ర-సింగరాయకొండ : మండలంలోని పాత సింగరాయకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ దివస్ వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. హిందీ దివస్ కు సంబంధించి హిందీ ఉపాధ్యాయురాలు శాంతి కుమారి హిందీ దివస్ యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు తెలియచేసారు.

దళితుల సమస్యలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి

- ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి
- అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
- దళితులకు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ కల్పించాలి
- విద్య వైద్యం అందరికీ అందాలి
- డీహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవాది సుబ్బారావు

విశాలాంధ్ర- కొనకనమిట్ల : రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాలు దృష్టి సారించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు కోరారు. శుక్రవారం ప్రకాశం జిల్లా కొనకనమిట్ల మండలం ఎస్సీ కాలనీ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో కూడా దళితులు అట్టడుగు స్థాయిలోనే ఉన్నారని వారికి కావాల్సిన అవసరాలను తీర్చడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పారం చేస్తూ ఎస్సీ కులాలకు అన్యాయం చేస్తున్నారని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నేడు ఎస్సీలపైన ఆంధ్ర రాష్ట్రంలో దాడులు జరిగితే స్టేషన్ బయలు ఇచ్చి పంపిస్తున్నారని ఇది ఆ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వాలు చేస్తున్న కుట్రని తెలిపారు. ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని అప్పుడే ఆ వర్గాల వారికి న్యాయం జరుగుతుందని పిలుపునిచ్చారు. దళిత కాలనీలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇంటి నివాస స్థలాలతో పాటు గృహాలను కూడా నిర్మించి ఇవ్వాలని కాలనీలో మంచినీటి వసతిని ఏర్పాటుచేసి వారి అవసరాలను తీర్చాలని కోరారు. అన్ని వర్గాలతో సమాన అవకాశాలను ప్రభుత్వాలు కల్పించాలని సూచించారు. ఈ అనంతరం ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కార్యక్రమంలోపిల్లి కొండయ్య, పిచ్చయ్య, పత్రా కాంతారావు, పత్రా కొండయ్య, పత్రా సురేష్, బాబురావు, పత్రా సుధా, కోటిపోగు కోటేష్, పత్రా చిన్న కొండయ్య పాల్గొన్నారు.

'ఏచూరి' మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

సంతాపసభలో ప్రముఖుల నివాళులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : కమ్యూనిస్టు యోధుడు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి దేశరాజకీయాల్లో తనదైన ముద్రవేసిన సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపియం జిల్లానాయకులు ఎస్ కె మాబు పేర్కొన్నారు. నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు గ్రామంలో రజక కళ్యాణమండపంలో సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం సీతారాం ఏచూరి సంతాప సభ కార్యక్రమం నిర్వహించారు. తొలుత పలువురు ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఓ పోరాట యోధుడ్ని కోల్పోయిందని ప్రజా సమస్యలపై నినదించిన సీతారాం ఏచూరి గళం మూగపోయిందని పేర్కొన్నారు. దేశ విదేశాల్లో విదేశాంగ విధానాలపై ఆయన గళం వినిపించారన్నారు విద్యార్థి దశలోనే అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి ఎదురొడ్డి నిలచి యూనివర్సిటీ చాన్సలర్ పదవికి రాజీనామా చేసేవరకు పోరాడిన ధైర్యశాలి అని కొని యాడారు. సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ యువనాయ కులు పాలపర్తి విజేష్ రాజ్ పాల్గొని సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏచూరి అకాల మరణం గురించి విన్నప్పుడు నా హృదయం భారమైందన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శ్రీకాంత్, జి బసవపున్నయ్య, యు వెంకటేశ్వర్లు, మక్కెన బాబురావు కె శ్రీనివాసరావు, అంకమ్మ, ఎన్ రామారావు, ప్రభుదాస్, రామాంజనేయులు, యోనా, రావెళ్ళ వెంకట్రావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

బొజ్జ గణపయ్య.. నమోస్తుతే

విశాలాంధ్ర-ముండ్లమూరు : వినాయక చవితి పండుగను మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా జరుపుకుంటున్నారు. వినాయక చవితి పండుగ సందర్భంగా పలు గ్రామాల్లో ఏడవ రోజు వినాయకుని విగ్రహాలు ఏర్పాటు చేసి ఉదయం సాయంత్రం వేళల్లో అశేష జనవాహిని మధ్య పూజలు అందుకుంటున్నాడు. ఆది దేవునికి తమ విఘ్నాలు తొలగి శుభాలు చేకూరాలంటూ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ముళ్ళమూరులోని నాగారుపమ్మ దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయక స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. విద్యార్థులు భక్తిలో ఆకర్షితులై పూజలు చేస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతి ఏర్పాటు చేశారు. పూజారి దుర్భాకుల శ్రీనివాస శర్మ వేద మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మండపాల వద్ద ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు, భోజన వసతి ఏర్పాటు చేశారు.

తాగే నీటిలో పురుగుల మందు

మురారిపల్లెలో దుండగుల దుశ్చర్య!

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : మంచినీటి ట్యాంకర్లో దుండగులు పురుగుల మందును కలపడం కలకలం రేపింది. వర్గ పోరు నేపథ్యంలో ఈ సంఘటన చోటు చేసుకుందని గ్రామస్థులు చెబుతున్నారు. వారి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మురారిపల్లెలో మంచి నీటి సమస్య తీవ్రంగా ఉండటంతో తెదేపా నాయకుడు రమణారెడ్డి తన సొంత ఖర్చులతో గత నెల రోజుల నుంచి మంచినీటి ట్యాంకర్ ద్వారా రోజుకు పది ట్రిప్పుల నీటిని ఉచితంగా సరఫరా చేస్తున్నారు. ఈ ట్యాంకర్ పై జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్య క్షుడు, తెదేపా నేత మన్నె రవీంద్ర బొమ్మ పెట్టి నీరందిస్తున్నారు. ఈ నేపథ్యంలో గుర్తు తెలియని వ్యక్తులు గురువారం ఉదయం ఆ ట్యాంకర్‌పై ఉన్న రవీంద్ర బొమ్మను తొలగించి నీటిలో పురుగుల మందు కలిపేశారు. ఉదయం వేళ రంగు మారి, మందు వాసనతో కూడిన నీరు వస్తుండటంతో స్థానికులు కలవరానికి గురయ్యారు. వెంటనే ట్యాంకర్లో నీళ్లను పరిశీలించి పురుగుల మందు కలిపారని నిర్ధారించుకుని ఆ నీటిని పట్టుకోలేదు.

తనపై కక్షతో గ్రామంలోని వైరి వర్గం ఈ దుశ్చర్యకు పూనుకుందని దాత రమణా రెడ్డి వాపోయారు. దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

ఏచూరి మృతికి ఘన నివాళి

విశాలాంధ్ర-పర్చూరు: సీపీఎం నాయకులు సీతారామ్ ఏచూరి మృతికి స్థానిక సీఐటీయు కార్యాలయంలో శుక్రవారం పార్టీ నాయకులు, సీఐటీయు ప్రతినిధులు చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. ఏచూరి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, చిన్నదాసు, దేవిడ్‌లు ఉన్నారు.

క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-పర్చూరు: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, కేజీబీవీఎస్, సోషల్ వెల్ఫేర్, మోడల్ స్కూల్స్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొనాలని జిల్లా పాఠశాల క్రీడల కార్యదర్శి ఈదర చింపారెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో అండర్-14,17 ఉన్నవారు, కళాశాల స్థాయిలో అండర్-19 స్థాయిల్లో పోటీల్లో పాల్గొనవచ్చునని తెలిపారు. ఈనెల 18వ తేది నుండి ఎంపిక జరుగుతుందన్నారు. బాస్కెట్ బాల్, పుట్ బాల్, రెజ్లింగ్, సీబక్ తక్రా, టేబుల్ టెన్నిస్ పోటీలు జరుగుతాయని, విద్యార్థినీ, విద్యార్థులు పోటీలలో పాల్గొనాలని తెలిపారు. వివరాలకు సహాయ కార్యదర్శిని 9848125706 ద్వారా సంప్రదించాలని చింపారెడ్డి తెలిపారు.

ప్రజల ఆరోగ్యంపై పురుగుమందుల ప్రభావం

విశాలాంధ్ర - అద్దంకి : ప్రజల ఆరోగ్యంపై పురుగుమందుల ప్రభావం ఉంటుందని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ అన్నారు.శుక్రవారం మండలంలోని కలవకూరు గ్రామంలో జరిగిన పొలంబడి కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ విచ్చలవిడిగా ఎరువులు పురుగుమందుల వాడకం వలన భూమి, ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని తెలిపారు.పురుగుమందులు పిచికారి చేసేటప్పుడు వాలుకు అనుకూలంగా పిచికారి చేయాలని తెలిపారు.కళ్ళకు కంటి అద్దాలు పెట్టుకోవాలని పురుగుమందులు నేరుగా చేతులతో కలపకూడదని తెలిపారు. కార్యక్రమంలో ఏఈఓ కోటేశ్వరరావు,గ్రామ వ్యవసాయ సహాయకులు మస్తాన్ రావు తదితరులు పాల్గొన్నారు.

కౌండిన్య సేవా సమితి లక్ష విరాళం

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె కౌండిన్య సేవ సమితి వారి ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం లక్ష రూపాయలు విరాళం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు టీడీపీ నాయకుడు అనగాని శివప్రసాద్‌కు రేపల్లె కౌండిన్య సేవ సమితి సభ్యులు అందజేశారు.పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో కౌండిన్య సేవా సమితి సభ్యులు జి మురహరరావు,ప్రసాద్,రవికుమార్,పి.వెంకట సుబ్బారావు, వెంకటేశ్వరరావు,మాధవరావు,శివ శంకర్,సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

నమ్మకస్తులు,కార్యకర్తలు నాతో రండి

- మాజీ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు
- ఆయన నివాసంలో క్యాడర్‌తో అంతర్గత సమావేశం
- అసెంబ్లీ పు:నర్విభజన జరిగితే కూచినపూడి టీడీపీ టికెట్‌పై ఆశ

విశాలాంధ్ర - రేపల్లె : నన్ను నమ్ముకున్న కార్యకర్తలు, అభిమానులు,నాయకులు, టీడీపీలో చేరటానికి ఎలాంటి అభ్యంతరాలు లేని వారు నాతోపాటు రావచ్చని ఎలాంటి బలవంతాలు చేయమని మాజీ మంత్రి,మాజీ రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రామారావు ఆయన నివాసంలో జరిగిన అంతర్గత సమావేశంలో కోరినట్లు చెప్పారు. వైఎస్ఆర్సిపి తరఫున రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన మోపిదేవి వెంకటరమణరావు గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర మంత్రివర్గంలో కీలకమైన శాఖలను నిర్వహించి తీర ప్రాంతంలో బీసీ సామాజికవర్గంలో తన కంటూ ఒక ప్రత్యేకత సాధించిన నాయకుడిగా పేరు పొందారు. వైఎస్ ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ముఖ్య అనుచరుడిగా రాష్ట్రంలో, జిల్లాలో రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గంలో మోపిదేవి వెంకటరమణారావు వైఎస్ ఆర్సిపి పార్టీ బలోపేతానికి సుస్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసిన నాయకుడు మోపిదేవి.అలాంటి మోపిదేవి వెంకటరమణారావు ఇటీవల 2024 అసెంబ్లీ ఎన్నికలలో తనకు గాని,తన కుమారుడికి గాని టిక్కెట్టు కేటాయిస్తారని రేపల్లె నియోజకవర్గంలో వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల గురంచి ప్రచారం చేయటంలో తన కుమారుడైన రాజీవ్‌ని ప్రచార రాజకీయాల్లో దించారు.రేపల్లె అసెంబ్లీ నియోజకవర్గం నుండి పార్టీ అధిష్టాన వర్గం టికెట్ ఇవ్వకుండా నియోజకవర్గంలోని డాక్టర్ ఈపూరు గణేష్‌కు ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైఎస్ ఆర్సిపి తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో అప్పటినుండి కొంత అసంతృప్తిగా ఉన్న మోపిదేవి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. కొన్ని రోజుల్లో టీడీపీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో మోపిదేవి టీడీపీలో చేరి పార్టీ కండువా కప్పుకోనున్నట్లు తెలుస్తోంది .ఇందుకు టీడీపీ అధిష్టాన వర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు రేపల్లె పట్టణ నియోజకవర్గస్థాయిలో చర్చించుకుంటున్నారు.అసెంబ్లీ పునర్విభజనలో భాగంగా కూచినపూడి నియోజకవర్గం,రేపల్లె నియోజకవర్గం రెండుగా విభజిస్తారని ఆశతో కూచినపూడి నియోజకవర్గం నుండి టీడీపీ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా టికెట్ మోపిదేవి వెంకటరమణారావుకు ఇస్తారనే ఆశతోనే పార్టీకి వస్తున్నారని కార్యకర్తలు వెల్లడిస్తున్నారు.

వరద బాధితులకు నిత్యవసరాలు పంపిణీ

విశాలాంధ్ర - అద్దంకి : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావుతో కలిసి శుక్రవారం విజయవాడలోని సింగ్ నగర్‌లో పర్యటించారు.వరద ప్రభావిత ప్రాంతాలు అయిన పలు డివిజన్లలోని సుమారు 3,500 కుటుంబాలకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు విఘ్నేశ్ రెడ్డి బాధితుల కోసం పంపిన నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు విజయవాడను ముంచెత్తాయి అన్నారు. ఇంత విపత్తు సంభవించినప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు ముందుచూపుతో సమర్థవంతంగా ఎదుర్కొన్నారన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు కలెక్టరేట్‌లో ఉంటూ మంత్రులను,అధికార యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తూ బాధితులకు అండగా నిలిచారన్నారు. వరదలతో నష్టపోయిన వారిని ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందన్నారు.ఇందుకు సంబంధించి వరద నష్టం అంచనాకు కూడా ప్రత్యేక బృందాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు.అంచనాలు పూర్తికాగానే పరిహారం అందిస్తామని తెలిపారు.వరద బాధితులకు సాయంగా కందుల విఘ్నేశ్ రెడ్డి నిత్యవసర సరుకులను పంపిణీకి ముందుకు రావడంపై మంత్రి అభినందించారు.

వరద ముంపులోనే పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణం

విశాలాంధ్ర - రేపల్లె : ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రేపల్లె పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణాలు వర్షపు నీటితో నిండిపోయి చెరువులను తలపిస్తున్నాయి. వారం రోజుల నుంచి వర్షాలు పడకున్నా పాలిటెక్నిక్ కళాశాల గతంలో కురిసిన భారీ వర్షపు నిలవడంతో ఎటుపోయే మార్గం లేక నీటిలోనే ఉంది. భారీ వర్షాలు,వరదల కారణంగా కళాశాలకు సెలవలు పూర్తి కావడంతో కళాశాలకు వచ్చే విద్యార్థులు ఈ వర్షపు నీటిలో నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భారీ వర్షాల కారణంగా కళాశాల ప్రాంగణం లోతట్టుగా ఉండటంతో వర్షం కురిసిన సమయంలో నీరు నిలువ ఉండి డ్రైన్లలోకి పోవడానికి వీలు లేకుండా ఉండటంతో ప్రాంగణమంతా వర్షం నీరుతో నిండిపోయి ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం కుళ్లిపోయి తటాకంగా ఉండడంతో కళాశాల ప్రాంగణమంతా భరించలేని దుర్గంధం వెదజల్లుతోందని విద్యార్థుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు నిలువ ఉన్న ఈ భారీ వర్షపు నీటిని మోటార్ల ద్వారా డ్రైనేజీ ల్లోకి తోడించాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ లెటర్ బాధితుడికి అందజేత

విశాలాంధ్ర - రేపల్లె : మండలంలోని చాట్రగడ్డ గ్రామానికి చెందిన ఉయ్యూరు వెంకట నాగేశ్వర రావు,అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో వైద్య ఖర్చులు కోసం రూ.17,00,000 ఎల్‌ఓసి (సి.ఎం.ఆర్.ఎఫ్) లెటర్‌ను నాగేశ్వరరావుకి అనగాని శివప్రసాద్ అందజేశారు.ఈ కార్యక్రమంలో చాట్రగడ్డ సర్పంచ్ వుయ్యూరు గంగాధర్,వాకా శ్రీనివాసరావు, జొన్న వాసు,జొన్న రామస్వామి,మోర్ల అంజయ్యలు పాల్గొన్నారు.

వరద బాధితులకు రామకూరు గ్రామస్తులు విరాళం

విశాలాంధ్ర - అద్దంకి : వరద బాధితులకు అండగా నిలిచేందుకు జే.పంగులూరు మండలం రామకూరు గ్రామ టీడీపీ కార్యకర్తలు ముందుకు వచ్చారు.సర్పంచ్ పెడవల్లి అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలసి రూ.1లక్ష 70వేలను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు.కష్టకాలంలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు రామకూరు ప్రజలు ముందుకు రావడంపై మంత్రి గొట్టిపాటి హర్షం వ్యక్తం చేశారు.

పోషకాహారంతో వ్యాధినిరోధక శక్తి



విశాలాంధ్ర - యద్దనపూడి : పోషకాహారం వల్ల విద్యార్థులలో రక్తహీనత తగ్గించి వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించవచ్చని సీడీపీఓ సుభద్ర అన్నారు.మండలంలో పూనూరు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, తల్లులకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చిరుధాన్యాల వల్ల పోషక విలువలు మెండుగా పెంపొందించుకోవచ్చన్నారు.అనంతరం పోషకాహార విలువలపై గ్రామంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ జి.సుజాత,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.సుభాషిణి, ఉపాధ్యాయులు కొండమ్మ జి.కోటేశ్వరమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు,తల్లులు పాల్గొన్నారు.

బాపట్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

- ఉదయం 8 నుంచి 11 గంటల వరకు పార్టీ కార్యాలయంలో ఉంటా
- వారంలో ఒక రోజు గ్రామం లేదా వార్డులు సందర్శన
- ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి వంద రోజులు గడుస్తున్న నేపథ్యంలో బాపట్ల నియోజకవర్గం అభివృద్ధి వైపు అడుగులు వేయబోతున్నామని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పేర్కొన్నారు. బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించి వంద రోజులైన సందర్భంగా టీడీపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అధ్యక్షులకి,మహిళ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఐదు సంవత్సరాలలో సువర్ణమైన బాపట్లగా తీర్చిదిద్దడమే నా లక్ష్యమని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు పార్టీ కార్యాలయంలో సోమవారం, మంగళవారం,బుధవారం,గురువారం,శుక్రవారం ప్రజలకు అందు బాటులో ఉంటానని పేర్కొన్నారు.ప్రతి సోమ మంగళవారాల్లో పట్టణ పరిధిలోని వార్డులలో అధికారులు నాయకులతో స్వయంగా పర్యవేక్షణ చేసి వార్డులలో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా వెళతానన్నారు.బుధవారం బాపట్ల మండలంలో ఉంటానని,గురువారం కర్లపాలెం మండలం పార్టీ ఆఫీసులో, ప్రతి శుక్రవారం పిట్లలవానిపాలెం పార్టీ ఆఫీసులో ప్రజలకి అందుబాటులో ఉంటానని తెలిపారు.ప్రతి శనివారం ఒక గ్రామంలో గాని,ఒక వార్డులో పర్యవేక్షణ చేస్తూ ఆయా ప్రాంతాల్లో ఉన్నటువంటి సమస్యలపై అధికారులు పార్టీ నాయకులతో కలసి సమస్యలు పరిష్కరించే దిశగా వెళతానని తెలిపారు. పురపాలక సంఘంలో అధికారుల పాత్ర లేకుండా వారి పేరుతో కొంతమంది వ్యక్తులు నగదు తీసుకున్నట్లు తెలిసిందని పిలిచి వెనెక్కి ఇప్పించానన్నారు. నియోజకవర్గంలో జరిగే ఎటువంటి ప్రతి ఒక్క పనిలో పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు అందరూ పాల్గొని అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. మెడికల్ కాలేజీ పాలసీలను మార్చే యోచనలో ప్రభుత్వం ఉందన్నారు. దాని వల్లనే కొంచెం జాప్యం అవుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ వైద్యశాలలో కూడా ఉన్న సమస్యలపై త్వరలోనే పూర్తి చేస్తానన్నారు.సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరికి తెలుగు దేశం పార్టీ తరపున ఆయనకి ఘనంగా నివాళులర్పించా రు.50 సంవత్సరాల నుంచి రాజ కీయ సేవ చేసిన విశిష్ట నాయకులు కామ్రేడ్ సీతారాం ఏచూరి,జాతీయ స్థాయిలో అనేక ప్రజా ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా పార్టీకి నాయకత్వం వహించారన్నా రు.ఆరోగ్య సమస్యల నేపథ్యంలో ఆయన మృతి చెందారనే వార్త తీవ్ర విషాదాన్ని నింపిందన్నారు.ఆయన కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

చంద్రబాబు,లోకేష్ చిత్తశుద్ధితోనే చేనేత ఆరోగ్య బీమా

-ఏపీ వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నాగేశ్వరరావు

విశాలాంధ్ర - రేపల్లె : చేనేత కార్మికుల కోరిక నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి లోకేష్,రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ చేనేత మంత్రి సవితలకు ఏపి రాష్ట్ర వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జి.వి.నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి చేనేత కుటుంబానికి ఆరోగ్య భీమాకు 2,100 ప్రీమియం చెల్లించేందుకు,రాష్ట్రంలోని 1,22,864 చేనేత కుటుంబాలకు 25.76 కోట్లు చెల్లించేందుకు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ నిర్ణయించడం అభినందనీయమన్నారు.చేనేతలపై వారికున్న నిబద్ధత తెలియజేస్తోందని రూ.10000ల ఓపి వైద్యం చేయించుకొనుటకు కుటుంబంలో భార్య,భర్త, ఇద్దరు పిల్లలకు ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు,లోకేష్ చేనేత కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు నేడు ఆరోగ్య భీమాను అమలు చేయడం పట్ల రాష్ట్రంలోని చేనేతల్లో హర్షం వ్యక్తం అవు తుందని నాగేశ్వరరావు ఈ సందర్భంగా నేత కుటుంబాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

పేద మహిళలకు కుట్టు మిషన్ వితరణ

విశాలాంధ్ర - అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో స్థానిక నాగార్జున మెడికల్స్ రాచమల్లు జగదీశ్వర్, జస్వంతల జన్మదినం సందర్భంగా వారి సౌజన్యంతో శుక్రవారం దేనువకొండ గ్రామానికి చెందిన పేద మహిళ షేక్ మీరాబికి కుట్టు మిషన్ వితరణ చేశారు.తన కుటుంబ పోషణకు ఉపయోగపడే కుట్టు మిషన్ వితరణ చేసినందుకు రోటరీ వారికి,దాతలకు షేక్ మీరాబి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య,చుండూరి మురళి సుధాకర్ రావు,సభ్యులు సంధి రెడ్డి శ్రీనివాసరావు,దేవ పాలన,మల్లాది శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కామ్రేడ్ ఏచూరికి ఘన నివాళులు

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మొండ్రు ఆంజనేయులు అధ్యక్షతన కమ్యూనిస్ట్ వామపక్ష భావజాలం నేత కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేసిన విప్లవ యోధుడిగా మిగిలిపోతారన్నారు.కార్యక్రమంలో బొంతు దశరథ,నాతోని, హనుమంతరావు,ఎడ్ల రవి,చెన్నుపాటి హరిబాబు తదితర వామపక్షజాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

రేపు ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రమేష్ హాస్పిటల్స్,గుంటూరు వారు సంస్థాగత సామాజిక బాధ్యతగా సెప్టెంబర్ 15వ తేదీ,ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 4 గంటల వరకు తెనాలి రోడ్డులో మల్లాది రంగారావు కాంప్లెక్స్‌లో రమేష్ స్పెషాలిటీ క్లినిక్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు.ఈ వైద్య శిబిరంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ పిజే సందీప్,డాక్టర్.ఆకిఫ్ మహమ్మద్ బేగ్,సాంక్రమిక వ్యాధుల ప్రత్యేక సూపర్ స్పెషాలిటీ వైద్య నిపుణులుడాక్టర్.నీరేన్ రావెల,మెదడు,నరముల వైద్య నిపుణురాలు డాక్టర్ దీప్తి,ఊపిరితిత్తుల వైద్యనిపుణులు డాక్టర్.బాల భాస్కర్ కీళ్ళు ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ భరత్ చంద్ర పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. మరిన్ని వివరాల కోసం 8297000474 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఆహ్లాదకరంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర - చీరాల : విద్యార్థిగా ఉంటూ సీనియర్ల సలహాలు సూచనలతో కొత్తగా కళాశాలలో చేరిన విద్యార్థులు ముందుకు సాగా లని సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల రిటైర్డ్ లైబ్రేరియన్ పులగూర జయ శీలరావు అన్నారు.శుక్రవారం కళాశాల ఆవరణలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు ప్రథమ సంవత్స రంలో చేరిన విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించా రు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు అధ్యక్షత వహించగా కళాశాల కరస్పాండెంట్ శీలం విద్యాసాగరరావు గౌరవ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రాణహిత హాస్పిటల్ డైరెక్టర్ గద్దం సుభాషిని మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య అనేది విద్యార్థి దశలో ఎంతో కీలకమైనదని ఈ దశలో విద్యపై ఆసక్తి చూపితే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి ఎంతో దోహద పడుతుందన్నారు. గత సంవత్సరం బైపీసీ,ఎంపీసీ, సీఈసీలో ప్రథమ,ద్వితీయ, తృతీయ స్థానాలలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు గద్దం సుభాషిణి నగదు పురస్కారంతో ప్రోత్స హించా రు.కళాశాల సీనియర్ విద్యార్థి రాజు జ్ఞాపికలు మెడల్స్‌తో ఉత్తమ విద్యార్థులుగా నిలి చిన వారిని అభినందించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక వేడుకలలో విద్యార్థిని,విద్యార్థులు ఆటపాటలతో ఆహూతులను అలరించారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన వ్యాసరచన,వక్తృత్వం పోటీలు

విశాలాంధ్ర - బాపట్ల : వికసిత్ భారత్‌లో భాగంగా వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 అను అంశంపై జిల్లా స్థాయిలో వ్యాసరచన,వక్తృత్వం పోటీలు పట్టణంలోని ఏవీవీ ఉన్నత పాఠశాల శుక్రవారం నిర్వహించా రు.మండల స్థాయి పోటీలలో ప్రథమ స్థానాన్ని పొందిన విద్యార్థులు ఈ పోటీలకు హాజరైయ్యారు.వక్తృత్వ పోటీలో జే.పంగులూరు మండలంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ బూదవాడకు చెందిన జి.మురళీకృష్ణ సాయిరాం ప్రథమ స్థానాన్ని,కొల్లూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన బి.దివ్య తేజశ్రీ ద్వితీయ స్థానాన్ని,నగరం మండలం ఏజెడ్‌పిహెచ్‌ఎస్ ఉల్లిపాలెంకు చెందిన జి.కవిత తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.వ్యాసరచన పోటీలో నగరం మండలం ఏజెడ్ పిహెచ్‌ఎస్ ఉల్లిపాలెంకు చెందిన కె.లక్ష్మి సింధూర ప్రథమ స్థానాన్ని, తిమ్మాయపాలెం పాలెం జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన ఏ.తన్మయి ద్వితీయ స్థానాన్ని,నిజాంపట్నం బీసీ వెల్ఫేర్ స్కూలుకు చెందిన డి.రవి కిషోర్ తృతీయ స్థానాన్ని పొందారు.కార్యక్రమానికి బహుమతి ప్రధాన కార్యక్రమానికి బాపట్ల ఉప విద్యాశాఖ అధికారి జి. వెంకటేశ్వర్లు హాజరై గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా సరస్వతి మెమోరియల్ జూనియర్ కళాశాల ఆచార్యులు ఎస్కే.ఎన్.జాన్ సైదా, పి.రమ్యలత,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఐసిహెచ్ డేనియల్,ఏవిఐ హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని వై.సత్యవతి వ్యవహరించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్ పర్యవేక్షించారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

సెక్యూరిటైజేషన్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

వీహెచ్ఎఫ్‌సిఎల్ నుండి పొందిన పరపతి సౌకర్యాల యొక్క వడ్డీని చెల్లించడంలో మరియు అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. అందుచేత సదరు పరపతి సౌకర్యాలు నిరర్థక ఆస్తులుగా మారాయని వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబైలోని దాని ప్రధాన కార్యాలయం ద్వారా ఈ క్రింది రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద వారికి ఈ నోటీసులు జారీ చేయబడ్డాయి, అయితే అవి వారికి అందజేయబడక తిరిగి వచ్చినందున బహిరంగ నోటీసు మార్గంలో వారికి దీని గురించి తెలియజేయడమైనది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	తనఖాపెట్టబడిన ఆస్తి యొక్క వివరాలు
లక్ష్మీ నారాయణ మణిమెల (రుణగ్రహీత), నాగమ్మ మణిమెల (సహ-రుణగ్రహీత), అనూష మణిమెల LP0000000021032	20-ఆగస్టు-24/ తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జీలతో 14-ఆగస్టు-24 నాటికి రూ.718347/-	"సర్వే నం.51/74, డోర్ నం.-1-99, బొడ్డు రాయి దగ్గర, గోనెపలి వారి పాలెం గ్రామం, ఇలపవులూరు గ్రామ పంచాయతీ, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా, ఎ.పి., బొడ్డురాయి సెంటర్ చీమకుర్తి, ఆంధ్రప్రదేశ్, 523263. ఈ కింది సరిహద్దుల పరిధిలో అన్ని అనుభవ హక్కులతో 242 చదరపు గజాలు" హద్దులు: ఉత్తరం: మణిమెల వెంకట శేషయ్య భూమి, దక్షిణం: కుంచాల కోటయ్య ఖాళీ భూమి, తూర్పు: రోడ్, పడమర: సులక పోలమ్మ భూమి.

నోటీసు సర్వీసుకు ప్రత్యామ్నాయంగా ఈ చర్యలు తీసుకోబడును. ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తం బకాయిలు చెల్లించవలెనని పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారుల (ఎక్కడైనా వర్తించే చోట)కు సూచించడమైనది. విఫలమైన పక్షంలో ఈ నోటీసు తేదీ నుంచి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి. దయచేసి పేర్కొన్న నోటీసు సెక్షన్ 13(13) ప్రకారం రుణగ్రహీతలకు/గ్యారంటీదారులకు/ తనఖా పెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని తెలియజేసిందని తెలియజేయండి. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న తనఖాపెట్టిన ఆస్తిని విక్రయించరాదని/లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని రుణగ్రహీతలకు/ హామీదారులకు/తనఖాదారులకు తెలియజేసినట్లు కూడా దయచేసి పేర్కొన్న నోటీసును భావించవలెను.

తేదీ: 14.09.2024
ప్రదేశము: ప్రకాశం

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన లిమిటెడ్

వరద బాధితులకు సీపీఐ రూ.25 వేలు విరాళం

విశాలాంధ్ర-మార్కాపురం : విజయవాడ వరద బాధితులకు సహాయార్థం భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) రూ.25 వేలు విరాళాలు సేకరించినట్లు నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి అందె నాసరయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూనే మరోవైపు తమ పార్టీ, ప్రజా సంఘాలు విపత్తు సమయంలో సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. బాధితులకు అండగా జరిగిన విరాళాల సేకరణ కార్యక్రమంలో తాపీ మేస్త్రిల అసోసి యేషన్ అధ్యక్షులు వై.రామిరెడ్డి, కరాటే మాస్టర్ మారంరెడ్డి శ్రీనివాస రెడ్డి, పూల సుబ్బయ్య కాలని కోయ శాఖ సహాయ కార్యదర్శి డి.అల్లురయ్య పాల్గొన్నారు.

'మాంటిస్సోరీ' రూ.1.50లక్షల విరాళం

విశాలాంధ్ర-ఒంగోలు: భారీ వరదలకు గురైన వారి సంక్షేమానికై మాంటస్సోరి యాజమాన్యం విద్యార్థులు ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.1.50లక్షలు ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌కి మాంటిస్సోరి ప్రకాష్ మంత్రి శ్రీనివాస రావుల చేతులమీదుగా అందచేశారువిపత్కర పరిస్థితిలో ప్రజలను ఆదుకొనేందుకు ముందుకు వచ్చిన మాంటిస్సోరి ప్రకాష్‌ను ఎమ్మెల్యే జనార్దన్ రావు ,మంత్రి శ్రీనివాసరావు అభినందించారు.

నిమజ్జనానికి తరలిన రెడ్‌స్టార్ యూత్‌ఫోర్స్ గణేశుడు

విశాలాంధ్ర-ఒంగోలు: మద్దిపాడు మండలం పేదకొత్తపల్లి అంజయ్య నగర్ కాలనీలో రెడ్ స్టార్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రుల్లో భాగంగా ఏడు రోజులు పూజలు అందుకొని శుక్రవారం కొత్తపట్నం నిమజ్జనానికి బయలుదేరింది, గణేష్ ని వద్ద లడ్డు వేలంపాట పాడడానికి గ్రామస్తులు ఆసక్తి చూపించారు.రూ. 25 వేలకు మద్దులూరి శ్రీనివాసరావు ఆయన సతీమణి అంజలి లడ్డును కైవసం చేసుకున్నారు.గణేష్ ని ఊరేగింపులో చిన్న పెద్ద మహిళ తేడా లేకుండా సంతోషంగా డాన్సులు వేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వారాహి మహా రథయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -ఒంగోలు: ఈనెల 22వ తేదీన తిరుపతిలో ప్రారంభమయ్యే శ్రీ వారాహి మహా రథయాత్రను జయప్రదం చేయాలని వారాహి ఉపాసకులు మహా రుద్ర స్వామి పేర్కొన్నారు. ఒంగోలులోని ఎంసీఏ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహా రుద్ర స్వామి మాట్లాడుతూ రాష్ట్రము సుభిక్షంగా ఉండాలని లక్ష్యంతో శ్రీ వారాహీ మహా రథయాత్రను ఈనెల 22వ తేదీన తిరుపతిలో ప్రారంభమై, 23వ తేదీన నెల్లూరు, 24వ తేదీన ఒంగోలు, 25వ తేదీన విజయవాడ, 26వ తేదీన రాజమండ్రి, 27వ తేదీన కాకినాడ, 28వ తేదీన అనకాపల్లి లో ముగుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వాహక కార్యదర్శి ఎంఎస్ రాజు, ఒంగోలు కార్యక్రమం పర్యవేక్షకులు నరసింగరావు, ఇందిరా దేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు.

వరద బాధితులకు విరాళం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఈదుమూడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు వరద బాధితుల సహాయార్థం బి.ఎన్. విజయకుమార్ చేతుల మీదగా విరాళం అందజేశారు. రూ.56వేల విరాళాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆళ్ల ప్రేమ్ చాంద్ , తెలుగుయువత నాయకుడు బాచిన అశోక్, నాయకులు రవి, గరటయ్య, సుబ్బారావు. బాబురావు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ఓబన్నపాలెం సర్పంచ్ పోలినేని వెంకటేశ్వర్లు వరదబాధితుల కోసం రూ.110 లక్షల విరాళాన్ని ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్‌కుమార్‌కు అందజేశారు. ఒంగోలు మంగమూరు రోడ్డులోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన్ను కలిసి నగదు అందజేశారు.

బాలినేనిని అధికార పార్టీలోకి చేర్చుకోవద్దు

జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు: గత 5 సంవత్సరాల కాలంలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి చేసిన అక్రమాలకు ,అవినీతికి రక్షణ కవచంగా ఉండటానికి ఆంధ్రప్రదేశ్ లోనీ అధికార పార్టీలుగా ఉన్న తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల లోకి చేరటానికి ప్రయత్నిస్తున్నారని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బాలినేని అవినీతి అక్రమాలపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పుర0ధేశ్వరిలు బాలినేని శ్రీనివాస్ రెడ్డి గతంలో చేసిన అవినీతి అక్రమాలను దృష్టిలో ఉంచుకొని వారి వారి పార్టీలలో చేర్చుకోరాదని కోరారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి అనుచరులు భూకబ్జాలు చేస్తూ దొంగ రిజిస్ట్రేషన్ లతో ఒంగోలు పట్టణంలో భయానక వాతావరణాన్ని సృష్టించారన్నారు. వీటి పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సిట్ ను పునరుద్ధరించి దర్యాప్తు ను వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. పోతురాజు కాలువ ఆధునీకరణ కోసం టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ మధ్యలో ఆ పని నిలిపి వేసినారని ఆ సమయంలో నిర్మించిన సైడ్ వాల్ కొద్దిపాటి వర్షానికే కూలిపోయిందని ఇందులో జరిగిన అక్రమాలలో బాలినేని పాత్ర ఉందన్నారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి బంధువు నిర్మిస్తున్న విల్లాల లెవలింగ్ కోసం అక్రమంగా కోట్లాది రూపాయల గ్రావెల్ తరలించడం ,విల్లాల నిర్మాణం లో వాగు పోరంబోకును కలుపుకోవటం పై దర్యాప్తు జరగాలన్నారు. ఇసుక, మట్టి, గ్రానైట్ అక్రమాల తవ్వకాలపై భారీ ఎత్తున అవినీతి జరిగిందన్నారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి నిరోధకునిగా బాలినేని వ్యవహరించారని అభివృద్ధి పై దృష్టి పెట్టకుండా పేకాట, బెట్టింగ్ లాంటి వ్యసనాలకు లోనై రాజకీయాలను భ్రష్టు పట్టించారన్నారు. వెలిగొండ ప్రాజెక్ట్ నేటికీ పూర్తి కాలేదని గుండ్లకమ్మ ప్రాజెక్టు లో గేట్లు కొట్టుకుపోతే వాటిని సైతం పునరుద్ధరించలేదన్నారు. ఎలాంటి వ్యాపారాలు పరిశ్రమలు నిర్వహించకుండా వందలాది కోట్ల రూపాయలు రాజకీయాల్లో ఎలా సంపాదించారో బాలినేని బహిర్గతం చేయాలన్నారు. బహిరంగంగా పేకాట ఆడుతానని, బెట్టింగ్ లు పెడతానని, రాజకీయ అవినీతికి పాల్పడుతున్నానని ప్రకటించిన బాలినేని శ్రీనివాస్ రెడ్డి ని ఏ రాజకీయ పార్టీ చేర్చుకోరాదని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక సదస్సును విజయవంతం చేయండి

దళిత నేత నీలం నాగేంద్రరావు

విశాలాంధ్ర-ఒంగోలు: నేడు ఒంగోలు అంబేద్కర్ భవనంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న సభకు ఎస్సీ ఐక్యతావాదులు హాజరుకావాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఒంగోలులోని తన కార్యాలయంలో నాగేంద్ర మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగ సవరణ జరగకుండా ఎస్సీ రిజర్వేషన్లను సుప్రీంకోర్టు తీర్పుతో నిర్ణయించలేరని నాగేంద్ర ప్రకటించారు. షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్పులు, తొలగింపులు, సవరణలు చేయాలంటే రాజ్యాంగ సవరణ ద్వారా మాత్రమే సాధ్యపడుతుందని నాగేంద్ర అన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

కూనం దంపతులు కోటి విరాళం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఈదుమూడి గ్రామానికి చెందిన సంధ్య మెరైన్స్ అధినేత కూనం వీరభద్రయ్య, కృష్ణకుమారి దంపతులు రూ.కోటి విరాళాన్ని ప్రకటించాడు. టీడీపీ నాయకుడు దామచర్ల సత్య ఆధ్వర్యంలో ఆ మేరకు నగదును సీఎం సహాయనిధికి అందజేస్తున్నారు. దీంతోపాటు గ్రామంలో సేవా కార్యక్రమంలో వీరభద్రరరావు దంపతులు నిర్వహిస్తున్నారు.

కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘన నివాళి

విశాలాంధ్ర-ఒంగోలు: సీపీఎం కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గారి సంతాప కార్యక్రమం శుక్రవారం ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయం ఎదుట మంచి పుస్తకం షాపు దగ్గర ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సంఘాల నాయకులు జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి ఎం జార్జి, కార్మిక నాయకులు వేజెండ్ల శివరావు, ప్రజాస్వామిక వాదులు ఆవుల సుబ్రహ్మణ్యం, చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంద్రాజుపల్లి ఆంజనేయులు, ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి ఏఎల్ ప్రసాద్, ఐ ఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, వివిధ సంఘాల నాయకులు వెంకటస్వామి, సుబ్బారావు, ఆచారి పాల్గొన్నారు.

సీపీఎం కార్యాలయంలో....

విశాలాంధ్ర-మార్కాపురం : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ పార్టీ నాయకులు డి కె ఎం రఫీ అధ్యక్షతన గురువారం సాయంత్రం సిపిఎం కార్యాలయంలో జరిగింది.

ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏపి యుడబ్లూజే జిల్లా అధ్యక్షులు ఎన్‌వి రమణ, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఒద్దుల వీరారెడ్డిలు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం సిపిఎం లో చేరిన ఏచూరి తుది శ్వాస వరకు అదే పార్టీలో కొనసాగిన మహోన్నత వ్యక్తిత్వం ఆయనదని అన్నారు. సీపీఎం నాయకులు గుమ్మా బాల నాగయ్య, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జవ్వాజి రాజు పాల్గొన్నారు.

ఎస్‌బిఎన్ఆర్ఎం పాఠశాలలో ఘనంగా హిందీ దివాస్

విశాలాంధ్ర-కొమరోలు : పట్టణంలోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం ఎయిడెడ్ పాఠశాలలో హిందీ దివాస్ సందర్భంగా శుక్రవారం వేడుకలను పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపల్ ఏరువ రేవతి నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వకృత్వ పోటీలను నిర్వహించారు. హిందీ ప్రాముఖ్యత గురించి హిందీ పండితులు విద్యార్థులకు వివరించారు. హిందీ ప్రాముఖ్యతను వర్ణిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ అబ్దుల్ ఫరూక్ మాట్లాడుతూ జాతీయ భాష అయిన హిందీని గౌరవించుకుందామని తెలిపారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అబ్దుల్ ఫరూక్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా వినాయకుని నిమజ్జనం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని గోకరాజు నల్లిబోయినవారిపాలెం గ్రామంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వినాయకునిని దర్శించుకునేందుకు గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు.వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లడ్డును వేలం నిర్వహించి భక్తులకు తీర ప్రసాదాలు అందజేసి గ్రామంలోని పురవీధుల్లో మేళా తాళాలతో,డీజే పాటలతో సందడి చేస్తూ వినాయకునికి నిమజ్జనానికి తీసుకువెళ్ళారు.

నాగులుప్పలపాడులో పోషణ మహోత్సవాలు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండల కేంద్రమైన నాగులుప్పలపాడు లో పోషణ మహోత్సవాలను సూపర్‌వైజర్ నాగరాజా గ్రామంలో ర్యాలీతో ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికలు గర్భవతులు పోషణ మహోత్సవాల్లో పాల్గొని అధికారులు సూచనలు పాటించాలని కోరారు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహారాన్ని బాలికలు బాలింతలు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు అంజమ్మ దిల్షాభి జ్యోతి పూర్ణిమ రమాదేవి పాల్గొన్నారు.

వందే భారత్ రైలుకు బాపట్లలో హాల్ట్ కల్పించాలి : ఎంపీ కృష్ణప్రసాద్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రజల సౌకర్యార్థం సికింద్రాబాద్ నుండి తిరుపతి వెళ్లే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు బాపట్లలో రిక్వెస్ట్ స్టాప్ ఇవ్వాలని ఢిల్లీలో రైల్వే బోర్డ్ చైర్మన్ సతీష్ కుమార్‌కి బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు.గురువారం రైల్వే బోర్డ్ చైర్మన్‌కి వినతిపత్రం అందజేసి వీలైనంత త్వరగా తగుచర్యలు తీసుకోవాలని కోరారు.బాపట్ల కేవలం జిల్లా కేంద్రంతో పాటు పార్లమెంటు నియోజకవర్గం కేంద్రం అని తెలిపారు. బాపట్లలో వందే భరత్ ఎక్స్‌ప్రెస్ రైలు స్టాప్ ఇవ్వటం వలన బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఉద్యోగులకు,చిన్న చిన్న వ్యాపారాలు చేసే వారికీ తిరుమల దర్శనంకి వెళ్లే భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

సీతారాం ఏచూరి మృతి పట్ల సంతాపం

విశాలాంధ్ర - రేపల్లె : భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్టు) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మృతి పట్ల భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) రేపల్లె ఏరియా సమితి తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది.శుక్రవారం రేపల్లె సీపీఐ కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పి. నాగాంజనేయులు మాట్లాడుతూ విద్యార్ధి దశ నుంచి నాయకత్వంలోకి వచ్చి కమ్యూనిస్ట్ ఉద్యమంలో చెరగని ముద్ర వేసుకున్న ఏచూరి జాతీయ స్థాయిలో సీపీఎంకు ప్రధాన కార్యదర్శిగా నియమితులై దేశంలో పీడిత ప్రజల కోసం అలుపెరుగని పోరాటాలను నిర్వహించారని ఆయన అన్నారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో సీపీఐ రేపల్లె ఏరియా సమితి కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, శంఖరరావు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకించాలి

- ఎమ్మెల్యే నరేంద్ర వర్మకు ముస్లింలు వినతి

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లును వ్యతిరేకించుటకు ఉన్న అవసరాన్ని తెలియపరుస్తూ ఈ మేరకు చందోలు,బాపట్ల ముస్లిం పెద్దలు,సామజిక కార్యకర్తలు,టీడీపీ నాయకులు,కార్యకర్తలు కలిసి శుక్రవారం బాపట్లలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మకు వినతి పత్రం అందజేశారు.బిజెపి ప్రభుత్వం విధానాల నుంచి ముస్లింలకు రక్షణ కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు పార్లమెంట్‌లో ఈ నల్ల చట్టాన్ని అమలు పరచకుండా కోరాలని వేగేశన నరేంద్ర వర్మకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పిట్టలవానిపాలెం మండల టీడీపీ పార్టీ ప్రెసిడెంట్ షేక్ మహమ్మద్ అఫ్జల్,చందోలు పార్టీ అధ్యక్షులు రజాక్,జావీర్ ఇక్బాల్, ఇనాయతుల్ల బెగ్, ఫక్రుద్దిన్,షేక్ బాషా,మహమ్మద్ ఫరూక్,ముఫ్త జబ్బార్,అమిరుద్దిన్, గౌస్ బెగ్ పాల్గొన్నారు.

సురక్షిత లైంగిక అలవాట్లపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - కొరిశపాడు : ప్రతి ఒక్కరూ సురక్షిత లైంగిక అలవాట్లపై అవగాహన ఉండాలని మండలం హెల్ప్ స్వచ్ఛంద సేవా సంస్థ మేదరమెట్ల టిఐ అవుట్ రిచ్ వర్కర్ ఆర్ కృష్ణవేణి అన్నారు.బాపట్ల జిల్లా హెచ్‌ఐవి ఎయిడ్స్ నియంత్రణ సంస్థ,హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ మీకు తెలుసా ఐఇసి అవగాహన కార్యక్రమంలో భాగంగా మేదరమెట్ల ఎస్టీ కాలనీలో సురక్షితలైంగిక అలవాట్లపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగు లక్షలకు పైగా హెచ్‌ఐవి ఎయిడ్స్ బాధితులు ఉన్నారని ఇది చాలా బాధాకరమైన విషయమన్నారు. హెచ్‌ఐవి ఎయిడ్స్ వ్యాధికి గురవుతున్నారని దీన్ని నియంత్రించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వం ఈ మీకు తెలుసా కార్యక్రమాన్ని ఎనిమిది వారాల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలు హెచ్‌ఐవి ఎయిడ్స్ వ్యాధికి గురికాకుండా తగు సూచన సలహాలు ఇస్తున్నట్లు తెలిపారు.హెచ్‌ఐవి ఎయిడ్స్ నిర్మూలన కోసం సూచనల కొరకు జాతీయ టోల్ ఫ్రీ1097 ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలన్నారు. పిఈ సువార్త శారద నయోమి పాల్గొన్నారు.

రాష్ట్రం తొలి సైబర్ సెక్యూరిటీ క్లబ్

◈ పిట్టలవానిపాలెం కేర్ హైస్కూల్ ఎంపిక

◈ సైబర్ నేరాలు నివారించటమే క్లబ్ లక్ష్యం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : వి.ది పీపుల్ ఇండియా, యస్ వి కెన్ యూత్ సంస్థ కింగ్స్ కాలేజ్ లండన్ అలుమ్ని కమ్యూనిటీ హైదరాబాద్ సభ్యులు కేర్ హైస్కూల్‌లో రాష్ట్రంలోని మొట్టమొదటి సైబర్ సెక్యూరిటీ క్లబ్‌ను ఏర్పాటు చేశారు. సైబర్ భద్రతను ప్రోత్సహించే లక్ష్యంతో అప్పటి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర అభివృద్ధి చేసిన సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్‌ను విజయవంతంగా అమలు చేసే లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు క్లబ్ నిర్వహకులు తెలి పారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు చేరుకొనేందుకు దేశంలోని యువత మహిళా సంఘాలకు సేవ చేసేందుకు పై సంస్థలు స్థాపించబడ్డాయన్నారు. యువత, విద్యార్థులు, మహిళలు సైబర్ నేరాల బా రిన పడకుండా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్థానిక పోలీస్ శాఖ సహకారంతో సైబర్ భద్రతకు Say Yes అనే థీమ్‌తో రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సమకాలీన డిజిటల్ ప్రపంచంలోని సవాళ్లను ఎదుర్కొనే ప్రజా భద్రత కోసం సమగ్ర విధానాన్ని అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. యువత మరియు విద్యార్థులను సైబర్ సురక్షితంగా ఉండేలా చేయడమే కాకుండా ప్రపంచ స్థాయిలో AI, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో కెరీర్ డెవలప్‌మెంట్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహించడంలో సహాయపడతాయన్నారు. కేర్ హైస్కూల్ ప్రిన్సిపల్ రమణ మాట్లాడుతూ సైబర్ భద్రత నేటి కాలంలో చాలా అవసరం అన్నారు. కింగ్స్ పూర్వవిద్యార్థుల సభ్యుడు (ప్రస్తుతం తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి) హర్ సహాయ్ మీనా, స్టీఫెన్ అనురాగ్ ప్రత్తిపాటి, సాహిల్ ఖాదర్, సుఫైద్, రోహన్ డిసోజా, రోస్లిన్ మేరీ, అకినేష్, రాహుల్ కటికలా, రంజన్ దారా అధ్యాపకులు బద్రీనాథ్, ప్రొఫెసర్ మనోజ్ బురగా పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా:రామకృష్ణ

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని నిజాంపట్నం టీడీపీ సీనియర్ నాయకులు బొమ్మిడి రామకృష్ణ అన్నారు.నిజాంపట్నం పంచాయతీ పరిధిలోని ఎక్స్ మిలటరీ కాలనీలో శుక్రవారం ఆయన సందర్శించారు.స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎక్స్ మిలటరీ కాలనీ,థామస్ పేట,రాఘవయ్య కాలనీ, ఎస్టీ కాలనీ,హార్బర్ తదితర ప్రాంతాలకు నీటిని సరఫరా చేసే పంప్ హౌస్‌ను పరిశీలించారు.నీటిని ఫిల్టర్ చేసే ట్యాంక్ మొత్తం నాచుతో నిండి అపరిశుభ్రంగా ఉండటం అలాగే నీటిని సరఫరా చేసే పైపులు తుప్పుపట్టి అధ్వన స్థితిలో ఉండటంతో సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి వెంటనే శుభ్రపరచి మరమ్మతులు చేయాలని కోరారు. మంచినీటి బావిని మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటానన్నారు.అలాగే గ్రామంలో పెరిగిన పిచ్చి మొక్కలు,చెట్లు వలన రోడ్లు మూసుకు పోవడమే కాకుండా పాములు,విషపురుగులు ఎక్కువై పోతున్నాయని భావించి వాటిని క్రేన్ సహాయంతో తొలగింప చేశారు.గ్రామంలోని ఏదైనా సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ఆ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటానని అయన ప్రజలకు హామీ ఇచ్చారు.అయన వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

వ్యక్తి మృతి.. కేసు నమోదు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : తెలియని కారణంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన జరిగింది. వివరాల ప్రకారం పిట్టలవానిపాలెం గ్రామానికి చెందిన పెరుమాళ్ల శ్రీనివాసరెడ్డికి గత 20 రోజుల క్రితం పొలంలో పని చేసుకుంటూ ఉండంగా పాము కాటుకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతన్ను చికిత్సకు నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొంది ఇంటికి వచ్చిన శ్రీనివాసరెడ్డి వినాయకుని నిమజ్జనానికి వెళ్లి పిట్టలవానిపాలెంలోని బండ్లమ్మ తల్లి ఆలయంలో నిద్రించగా ఉదయానికి బాడీ పారైజ్ అయినట్లు చికిత్స నిమిత్తం పిట్టలవానిపాలెం,చెరుకుపల్లి,గుంటూరు ఆసుపత్రుల్లో చికిత్స చేయించిన అనంతరం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సకి చేర్పించగా ఏదో తెలియని కారణంతో ఆ వ్యక్తి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

అనడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శుక్రవారం తెలిపారు.

17 నుండి 2 వరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

విశాలాంధ్ర - రేపల్లె : ఈనెల17 నుండి అక్టోబరు 2వ తేదీ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని విజయవతంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీచేశారని రేపల్లె మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా కమిషనర్ సాంబశివరావు మాట్లాడుతూ ఈ పరిశుభ్రత ప్రచార కార్యక్రమం ఈనెల 17న ప్రారంభమై పక్షం రోజుల పాటు అనగా గాంధీ జయంతి అక్టోబరు 2వరకూ నిర్వహించాలని చెప్పారు.పరిశుభ్రత అవగాహన కార్యక్రమాలను ఈ నెల 17న నుండి ప్రారంభించి పక్షం రోజుల పాటు నిర్వహించాలన్నారు.పరిశుభ్రతను పెంపొందించడానికి,స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఆయన వివరించారు.

పోషకాహారంతో మాతృ,శిశు మరణాలను అరికట్టవచ్చు :సీడీపీఓ

విశాలాంధ్ర - కర్లపాలెం : పోషకాహారంతోనే మాతృ,శిశు మరణాలను అరికట్టవచ్చని సీడీపీఓ లక్ష్మీపార్వతి అన్నారు. మండల కేంద్రం కర్లపాలెం దండుబాట రోడ్డులోని అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మసోత్సవాలు నిర్వహించారు.పోషక విలువలు కలిగిన ఆహారం గురించి తల్లులకు అవగాహన కల్పించారు.గర్భిణీలకు పోషకాహార కిట్లు ,చిన్నారులకు అన్నప్రాసన,మాసోత్సవాల సింబల్ పోషణ,న్యూట్రిషియన్ స్టాళ్ళను ప్రదర్శన చేశారు. తహశీల్దార్ వెంకటరత్నం,ఇన్‌ఛార్జి ఎంపీడీఓ ఏలీషా బాబు,సూపర్వైజర్ నాగ మల్లేశ్వరి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ నక్కా లలిత కుమారి,కార్యదర్శి మోడీ శ్రీనివాసరావు, శాంతకుమారి,వసంత ,వాణి, పద్మ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఏఆర్టీ పేషెంట్స్‌కు నిత్యాన్నదానం ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల : చైతన్య మనో వికాస కేంద్రం సంస్థ ద్వారా మానసిక సమస్యతో బాధపడుతున్న వారికి డాక్టర్లను పిలిపించి వైద్య సదుపాయం కల్పిస్తున్నా మని, ఎవరైనా ఆక్సిడెంట్ బారినపడినప్పుడు వైకల్యం చేతివేళ్లు,కాళ్ళు కోల్పోయినచో వారికి ఆర్టిఫిషియల్ లెగ్స్,ఫింగర్స్ ఏర్పాటు చేస్తున్నామని మనోవికాస కేంద్రం ఫౌండర్ వెంకన్నబాబు అన్నారు.చీరాల ఏరియా ప్రభుత్వ హాస్పిటల్లోని ఏఆర్‌టిలో మందులు వాడుతున్న పేషెంట్స్‌కు నిత్యా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. చీరాల డిఎస్పీ జగదీష్ నాయక్, ఏరియా హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిని, హాస్పిటల్ ఆర్ఎంవో శ్రీకాంత్, ఏపీసాక్స్ బాపట్లజిల్లా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జానీ బాషా,ఎఆర్టీ సిబ్బంది,ఐసీటీసీ పీపీటీసీటీ, డిఎస్ఆర్సి కౌన్సిలర్స్, ఎన్జీవో, గ్రామసిరి, పి.ఎం.కె వెంకటరావు పాల్గొన్నారు.